మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని..

అక్కపై తమ్ముడి హత్యాయత్నం

అరెస్టు చేసిన పోలీసులు

వెంకన్న అరెస్టు చూపుతున్న ఎస్సై జగదీశ్

తొర్రూరు, ఫిబ్రవరి 10 : మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో సొంత అక్కపై తమ్ముడు హత్యాయత్నం చేసిన ఘటన మాటేడు గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం.. మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న మద్యం తాగడానికి తన సొంత అక్క దూడపాక ఉప్పలమ్మను ఈ నెల 6వ తేదీన డబ్బులు అడిగాడు. తన దగ్గర లేవని ఉప్పలమ్మ చెప్పడంతో కోపం పెంచుకున్న వెంకన్న అదే రోజు సాయంత్రం గ్రామ ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద మాటు వేసి తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో ఉప్పలమ్మ మెడను నరికేందుకు ప్రయత్నించగా ఆమె తప్పించుకున్నది. ఈ సందర్భంగా ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి వెంకన్నను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సౌజన్యకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఎంసీపీఐయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న మాట్లాడుతూ.. కేసముద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, ఏకలవ్య, కేతిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

14, 15న సంత్ సేవాలాల్ జయంతి

హాజరుకానున్న మాజీ మంత్రి సత్యవతి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే

మహబూబాబాద్: సంత్‌సేవాలాల్ జయంతి వివరాలు వెల్లడిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్, ఫిబ్రవరి 10 : సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈ నెల 14, 15న శ్రీ సూర్యచంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. జీవహింస చేయకుండా సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ హాజరు కానున్నారని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి గిరిజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 15న తహసీల్దార్ కార్యాలయం నుంచి అనంతారం గ్రామ పరిధిలోని సంత్ సేవాలాల్ ఆలయం వద్దకు డీజే సౌండ్స్‌తో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. సమావేశం అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి సేవాలాల్ గుడి వరకు బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లూనావత్ అశోక్, దాము, రామూనాయక్, ఆంగోత్ కిషన్‌నాయక్, హుస్సేన్‌నాయక్, గిరిజన కులస్తులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

చిన్నగూడూరు, ఫిబ్రవరి 10 : సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని సంఘం నాయకులు శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాలాల్‌సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేశ్ మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి సందర్భంగా ఈ నెల 15న అన్ని గ్రామాల్లో గిరిజన సోదరులు హర్ ఘర్ భోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించేందుకు రూ.10కోట్ల నిధులు కేటాయించాలన్నారు. సంఘం నాయకులు బానోత్ రెడ్డి, గుగులోత్ సుధాకర్, మంగీలాల్, రంగ్యా పాల్గొన్నారు.

చిన్నగూడూరు: కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

తానంచర్ల మాజీ సర్పంచ్‌కు నివాళి

మరిపెడ, ఫిబ్రవరి 10 : తానంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ పాదూరి రాంచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం ఆయన పార్థివదేహం వద్ద డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి, జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, పానుగోత్ రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, జిల్లా మైనార్టీ నాయకుడు ఆయూబ్ పాషా, రావుల వెంకటరెడ్డి, దిగజర్ల శ్వేతాముఖేష్ ఉన్నారు.

'పది'లో వందశాతం ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో విజయలక్ష్మి

చిన్నగూడూరు, ఫిబ్రవరి 10: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించాలని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి (మండల ప్రత్యేకాధికారి) విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్నదని, విద్యార్థులు ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శిరీష, ఎంపీడీవో శ్యాంసుందర్, హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు సతీశ్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సోని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పలువురికి గాయాలు

వెంకటాపూర్, ఫిబ్రవరి 10: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని లింగాపూర్ గ్రామ స్టేజి వద్ద శనివారం సాయంత్రం జరిగింది. ఎస్సై చల్ల రాజు, స్థానికుల కథనం ప్రకారం.. మేడారంలో చిరు వ్యాపారం చేసేందుకు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన లోనికి తరుణ్ (22) టాటా ఏస్ వాహనంలో సామగ్రి తీసుకొని వెళ్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన ఐదుగురు మేడారం నుంచి ములుగు వైపు స్కార్పియో వాహనంలో వస్తున్నారు. ఈ క్రమంలో ముందు ఉన్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తరుణ్ క్యాబిన్‌లో ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందాడు. స్కార్పియో వాహనంలో ఉన్న ఎర్రగడ్డ వెంకన్న, కొండలు తీవ్రంగా గాయపడగా మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ములుగు ఏరియా దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మత రాజకీయాలను వ్యతిరేకించండి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 10 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను వ్యతిరేకించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఈ నెల 16న జరిగే అఖిల భారత కార్మిక, రైతు సమ్మెను విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జబ్బార్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు, అవలంబిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాల వల్ల కార్మికులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో ఓట్లు దండుకుని మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 16న పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, హుస్సేన్, రాము, కల్యాణ్, ముత్తయ్య, సైదులు, భావ్‌సింగ్, వేణు, భరత్, శంకర్, ప్రవీణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దనాగారంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన

నర్సింహులపేట, ఫిబ్రవరి 10 : మండలంలోని పెద్దనాగారం గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పందన జానపద కళా బృందం వారు తమ ప్రదర్శనల ద్వారా ప్రజలకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రమేశ్, అర్జున్, కృష్ణం రాజు, సదయ్య, కుమార్ పాల్గొన్నారు.

13న మండల సభ

తొర్రూరు, ఫిబ్రవరి 10: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

ఇన్‌చార్జి రేషన్ డీలర్‌ను మార్చొద్దు

- తక్షణమే ఉత్తర్వులు రద్దు చేయాలని అయ్యగారిపల్లి గ్రామస్తుల డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

వినతిపత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్ శోభన్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 10 : మండలంలోని అయ్యగారిపల్లి ఇన్‌చార్జి రేషన్ డీలర్ బానోత్ రాజును మారుస్తూ కొత్తగా ఎనమల్ల భారతమ్మకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ శోభన్ మాట్లాడుతూ.. తమ గ్రామ రేషన్ డీలర్ వేణు ఎనిమిది సంవత్సరాల క్రితం మృతి చెందడంతో రాముతండాకు చెందిన రేషన్ డీలర్ బానోత్ రాజుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తాజాగా, అధికారులు రాజును మారుస్తూ, ఇన్‌చార్జి డీలర్‌గా భారతమ్మను నియమించారని, ఆమె రేషన్ తీసుకోవాలంటే గ్రామస్తులు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలన్నారు. భారతమ్మ రేషన్ షాపును సక్రమంగా నిర్వహించదని, ప్రజలకు అందుబాటులో ఉండన్నారు. తక్షణమే భారతమ్మను తొలగించి రాజునే ఇన్‌చార్జి డీలర్‌గా కొనసాగించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. భారతమ్మ నియామకాన్ని తక్షణమే రద్దు చేయకపోతే గ్రామస్తులందరితో తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీటీసీలు మాలోత్ మంజులామంగ్యనాయక్, పింగిలి రజితాశ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు జాటోత్ అరుణాహరిచంద్‌నాయక్, బానోత్ రామన్ననాయక్, గ్రామస్తులు బానోత్ సూర్యనాయక్, ఇస్తారి, సంతోష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘటనా స్థలంలో బాధితులను ఓదార్చుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నరేశ్‌రెడ్డి

స్కూల్ బస్సు ఢీకొని ఒకరి మృతి

మరిపెడ, ఫిబ్రవరి 10 : స్కూల్ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని సూర్యాపేట-మహబూబాబాద్ జాతీయ రహదారిపై శనివారం జరిగింది. ఎస్సై తాహేర్‌బాబా కథనం ప్రకారం.. మండలంలోని గుండెపూడి గ్రామానికి చెందిన బానోత్ శంకర్(28) తానంచర్ల నుంచి స్వగ్రామం వైపు బైక్‌పై వస్తుండగా, మరిపెడ నుంచి తానంచర్ల వైపు వెళ్తున్న స్కూల్ బస్సు అదుపు తప్పి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. శంకర్‌కు భార్య కల్పన, మూడేళ్ల కొడుకు మోహిత్ ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాహేర్‌బాబా తెలిపారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, పానుగోత్ రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి పరామర్శించారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోండి

నర్సింహులపేట: ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీఈ మాధుసూదన్

నర్సింహులపేట, ఫిబ్రవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు విద్యుత్‌శాఖ డీఈ మాధుసూదన్ సూచించారు. శనివారం నర్సింహులపేటలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. గృహజ్యోతి పథకానికి ఇంటి కరెంట్ బిల్లు, తెల్లరేషన్ కార్డు నంబర్, ఆధార్ వివరాలు ఇస్తే సిబ్బంది ఆన్‌లైన్ చేస్తారన్నారు. ఏఈ పాండూనాయక్, లైన్‌మెన్ మంగీలాల్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిసాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి' సర్వేను పరిశీలించిన డీఈ

కేసముద్రం: విద్యుత్ సిబ్బంది మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్ పరిశీలించి మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. వినియోగదారులు తప్పనిసరిగా విద్యుత్ సర్వీస్ నంబర్, రేషన్, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ప్రజాపాలన దరఖాస్తు రశీదును విద్యుత్ సిబ్బందికి చూపించాలన్నారు. ఏఈ రాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జయంత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

బయ్యారం, ఫిబ్రవరి 10: రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో అలివేలు తహసీల్దార్ ఇమ్మానియేల్‌ను ఆదేశించారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్‌టీఆర్ కేసుల వివరాలు, ఎమ్మెల్సీ ఓట్ల దరఖాస్తుదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రేషన్ షాపుల్లో సక్రమంగా రేషన్ అందేలా తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రవి, ఆర్ఐ నారాయణ తదితరులు ఉన్నారు.

రెండు తలల పామును అడవిలో వదిలివేత

గూడూరు, ఫిబ్రవరి 10 : రైతులకు లభించిన రెండు తలల పామును అటవీ శాఖ అధికారులు శనివారం అడవిలో వదిలిపెట్టారు. భూపతిపేట సెక్షన్ పరిధిలోని నాజీతండా గ్రామ శివారు ప్రాంత రైతులకు శనివారం మధ్యాహ్నం మీటర్ పొడవు ఉన్న రెండు తలల పాము కనిపించింది. డీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం ఇవ్వగా, వెంటనే ఎఫ్‌బీవో భిక్షపతి మంగమ్మతో కలిసి వెళ్లి పామును పట్టుకొని వచ్చి భీమునిపాదం అటవీ ప్రాంతంలో వదిలారు.

జిల్లాలో ఎస్సైల బదిలీలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 10 : జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వు జారీ అయ్యాయి. గూడూరు పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై బానోత్ రాణాప్రతాప్ మహబూబాబాద్ టౌన్‌కు, కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న చింతపల్లి నగేశ్ గూడూరు పీఎస్ ఎస్‌హెచ్‌వోగా నియమితులయ్యారు. గంగారంలో పనిచేస్తున్న వీ దిలీప్ కొత్తగూడ ఎస్సైగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న జీ కరుణాకర్ దంతాలపల్లికి, పోలీస్ కార్యాలయంలో వీఆర్(వేకెన్సీ రిజర్వుడ్) ఎస్సైగా పనిచేస్తున్న బీ రవికుమార్ నర్సింహులపేటకు, డోర్నకల్‌లో పనిచేస్తున్న జే జాన్సీ పెద్దవంగరకు, మహబూబాబాద్ టౌన్‌లో పనిచేస్తున్న దీపికరెడ్డి మహబూబాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వోగా, టౌన్‌లో పనిచేస్తున్న విజయ్‌రామ్‌కుమార్ సీరోలు ఎస్సైగా, మరిపెడ ఎస్సైగా పనిచేస్తున్న ఎన్ జీనత్ గార్లకు, జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్కే తాహేర్‌బాబా మరిపెడకు బదిలీ అయ్యారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎం వంశీధర్ కేసముద్రం పీఎస్‌కు, సీసీఎస్‌లో పనిచేస్తున్న బీ మహేశ్ గంగారం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

ఆహార వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలి

డోర్నకల్, ఫిబ్రవరి 10: అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెన పల్లి శ్రీనివాస్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన డోర్నకల్‌లో మాట్లాడుతూ.. ఈ నెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు చెల్లించాలన్నారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరారు.

మహాసభను విజయవంతం చేయాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 10 : ఖమ్మంలో నేడు నిర్వహించనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు తాళ్లూరు రవీందర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభకు టీపీటీఎఫ్ కార్యకర్తలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గార్ల, ఫిబ్రవరి 10: గార్ల మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ మేనేజర్ గంగావత్ వెంకన్న శనివారం స్టడీ మెటీరియల్ అందజేశారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రత్నాకుమార్, పొట్ల నాగేశ్వరావు, రిటైర్డ్ ఎంఈవో రాంప్రసాద్, అప్పయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తొర్రూరు, ఫిబ్రవరి 10: అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు బీ హరికృష్ణచారి, బీ వెంకన్న, ఎం శ్రీనివాసచార్యులు, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, హేమలత, యాకూబి పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ

చిన్నగూడూరు, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని రామాలయంలో విశ్వహిందూ పరిషత్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులిపాటి నాగన్న, ఉపాధ్యక్షులుగా జక్కుల ఉప్పలయ్య, సత్యనారాయణ, కార్యదర్శిగా జడిగల వెంకటరమణ, కోశాధికారిగా మంగ్యానాయక్, సహాయ కార్యదర్శులుగా ఈశ్వర్‌రావు, సురేశ్‌ను ఎన్నుకున్నారు. ముఖ్య సభ్యులుగా మాచర్ల నవీన్, సుధాకర్, మల్లయ్య, కొమిరెల్లి ఎన్నికైనట్లు అధ్యక్షుడు తెలిపారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

కేసముద్రం, ఫిబ్రవరి 10 : రోటరీ క్లబ్ సభ్యుడు గిరిగిరి వెంకన్న ఆధ్వర్యంలో కేసముద్రం విలేజ్ హై స్కూల్‌లో విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దామోదర్ మాట్లాడుతూ.. పాఠశాలకు నడిచి వస్తున్న తొమ్మిది మంది నిరుపేద విద్యార్థినులకు వెంకన్న సైకిళ్లు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాల హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు కూర్న హరినాథ్ పాల్గొన్నారు.

సైకిళ్లను అందిస్తున్న తహసీల్దార్ దామోదర్

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గార్ల, ఫిబ్రవరి 10: పట్టణ కేంద్రానికి చెందిన షేక్ మదర్ బేగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ వీ దుర్గాప్రసాద్, టీ కృష్ణ, ఎస్ ప్రవీణ్‌కుమార్, యాకూబ్, వీరన్న, ఇమ్రాన్, మోహిన్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ప్రాణ ప్రతిష్ఠకు వేళాయే..

- రూ.కోటితో సత్యనారాయణపురంలో రామాలయం నిర్మాణం
- నేటి నుంచి ప్రాణ ప్రతిష్ఠ పూజలు

ప్రారంభానికి సిద్ధమైన రామాలయం

బయ్యారం, జనవరి 10: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయ ప్రాణ ప్రతిష్ఠకు వేళయింది. సుమారు రూ.కోటితో నిర్మించిన ఈ రామాలయ పనులు పూర్తికాగా, ఆదివారం నుంచి ప్రాణ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం కానున్నాయి. ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేసి, యాగశాల ఏర్పాటు చేశారు. 11వ తేదీన అంకురార్పణతో పూజలు మొదలు కానున్నాయి. 12న గో పూజ, అగ్ని ప్రాణప్రతిష్ఠ, మహాయంత్ర హోమం, 13న చత్రుస్థాపన, క్షీరాధివాసం, జలాధివాసం, నిత్యపూర్ణాహుతి, 14న యంత్రాల అభిషేకం, రత్నవిన్యాసం, విగ్రహ ద్వజస్తంభ ప్రతిష్ఠ తదితర పూజలను భద్రాచలం దేవస్థానానికి చెందిన వేద పండితులు, పూజారులు నిర్వహించనున్నారు. ప్రాణప్రతిష్ఠ చివరి రోజు మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. రామాలయ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సత్యనారాయణపురంలో పండుగ వాతావరణం నెలకొన్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

REAL ESTATE

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427